ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శనివారం | 07 డిసెంబరు, 2024 | పేజీలు : 06

## ఎస్.బి.ఐ బ్యాంక్ దోపిడి దొంగల ముఠా అరెస్టు



వివరాలు మెయిన్‌లో

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శుక్రవారం జనగామ ఆర్‌డిఓ కార్యాలయంలో షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా సాఫీగా జరగాలన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముభాకర్ చెక్కులు ఎప్పటికీ అప్పుడు లబ్ధిదారులకు అందజేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ఈ ఆర్థిక సహాయాన్ని అర్హున లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని దేవాలయాలను అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని తలెఇపారు. జనగామ ఎంఎల్‌ఏ పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి సిడిఎఫ్ నిధులు కేటాయిస్తానన్నారు. అనంతరం జనగామ, బచ్చన్నపేట, నర్మెట, తరిగొప్పుల మండలాలకు చెందిన 225 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముభాకర్ చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్, అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, వార్డు కౌన్సిలర్ స్వరూప, ఆర్డిఓ గోపిరాం పాల్గొన్నారు.

# మంత్రులు శ్రీధర్‌బాబు, సురేఖ పర్యటనపై ఏర్పాట్లు

### అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష



**ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి :** కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ పైలాన్ ఆవరణ లో శనివారం పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, జిల్లా మంత్రి కొండ సురేఖ జిల్లా పర్యటన సందర్భంగా ఏర్పాట్ల పై శుక్రవారం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్ష సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ పైలాన్ ప్రాంగణంలోని కైటెక్స్, గణేష్ ఏకోటె యంగ్ వన్ కంపెనీలను పరిశ్రమలు,ఐటీ శాఖ మంత్రి దుద్దుల శ్రీధర్ బాబు సందర్శించనున్నందున జిల్లా అధికారులకు కార్యచరణ ప్రణాళిక,రూట్ మ్యాప్ తో పాటు పకడ్బందీ ఏర్పాట్లు పై సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ బాధ్యతలు అప్పగించారు. కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ సందర్శన అనంతరం కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు నిర్మాణం లో భూమి కోల్పోయిన 863 మంది రైతులకు లక్కీ డ్రా ద్వారా ప్లాట్ నెంబర్స్ అలాట్ చేయడం జరుగునని, అందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం సంక్షేమ శాఖ అభివృద్ధి పనుల పై సమీక్షించారు.మధ్యాహ్న భోజనం పథకం, సంక్షేమ హాస్టల్స్ లో హీట్ వాటర్ ఏర్పాటు ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్ లేకుండా చూడాలని అనే అంశాల పైన సమీక్ష నిర్వహించడమైనది.ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ జి.సంధ్య రాణి, డిఆర్ఓ విజయలక్ష్మి, వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి ఉమారాణి, జడ్పి సీఈవో రాం రెడ్డి, డి ఏ ఓ అనురాధ, డిఆర్ డి ఓ కౌసల్యాదేవి, టిజిఐఐసి జోనల్ మేనేజర్ స్వామి, జిఎం ఇండస్ట్రీస్ సాల్మన్ రాజ్, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

**ఏర్పాట్లను పరిశీలించిన పరకాల శాసనసభ్యులు రేవూరి**

బ్రహ్మణ కమ్యూనిటీ హాల్ ను ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. శనివారం ప్రారంభించనున్న ఐటి శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కార్యక్రమంపై పరిశీలించారు. పరకాల నియోజక వర్గ పరిధి లోని 16 వ డివిజన్ గొర్రెకుంట హరిహర ఎస్టేట్ లో నిర్మించిన బ్రహ్మణ కమ్యూనిటీ హాల్ ను శనివారం రాష్ట్ర ఐటి, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రారంభించనున్న నేపథ్యం లో అట్టి ఏర్పాట్లను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడేలు శుక్రవారం క్షేత్ర స్థాయి లో ఏర్పాట్లను పరిశీలించి సమర్ధవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.



# పాఠశాలల అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధిః** పాఠశాలల అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఇంజనీరింగ్,విద్యశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆదేశించారు. శుక్రవారం జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు ,గురుకులాలు, మోడల్ స్కూల్ ,కళాశాలలు ,కేజిబీవీ ( కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు) సాంఘీక సంక్షేమ శాఖ గిరిజన సంక్షేమ శాఖ ,వెనుకబడిన తరతుల సంక్షేమ శాఖ వసతి గృహాలలో మౌళిక వసతులు అభివృద్ధిపై పంచాయతీరాజ్, ఇంజనీరింగ్ అధికారులు టీడబ్ల్యు ,ఈ ఐడి ఇంజనీరింగ్ అధికారులు వసతి గృహ అధికారులతో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సమీక్ష నిర్వహించారు. ఈసందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యాసంస్థలో తీసుకున్న చర్యలపై సమగ్ర నివేదికలను సమర్పించాలన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వం చేపట్టిన పనుల వివరాలను సమర్పించాలని వసతి గృహ అధికారులు ,పంచాయతీరాజ్, ఇంజనీరింగ్ అధికారులు టీడబ్ల్యూ ఈఐడి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇంకా పూర్తి కాలేని పనులను గుర్తించి వాటి ప్రధాన్యతను బట్టి నివేధికలు తయారు చేయాలని సూచించారు. పాఠశాలల్లో జరిగిన మరమ్మతులు నివేధికలు అందించాలని తెలిపారు. కొన్ని పాఠశాలలో రిపేర్లు ఇంకా మిగిలి ఉన్నాయని గుర్తించి వాటిని సత్వరమే పూర్తి చేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు. పాఠశాలలో నీటి సరపరా ,మరుగు దొడ్లు ,భవనాలు ,విద్యుత్, సరఫరా ,వంటి అంశాలను పరిశీలించి వాటి మెరుగు పరిచే చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. వసతి గృహాల్లో మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన పోషకారంతో కూడిన భోజనం అందించాలని ఆదేశించారు. భోజనం నాణ్యతను పరిశీలించడానికి అధికారులు తరచు సందర్శనలు చేయాలని సూచించారు. వసతి గృహాల్లో శుభ్రత పట్ల నిర్లక్ష్యం వహించవద్దని ప్రతి రోజు శుభ్రతను పరిశీలించాల్సిన భాద్యత ఎం.పి.డి.ఓలకి ,గ్రామ పంచాయతీ సక్రెటరీలకుఉందని ఆమె స్పష్టం చేశారు. పాఠశాల ప్రాంగణంలో ఉన్న పిచ్చి మొక్కలు చెత్త ఆపరిశుభ్రతను తొలగించాల్సిన బాద్యత ఎంపిడిఓలు పంచాయతీ సెక్రటరీలదేనని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ పనిని పంచాయతీ రాజ్ అధికారులు ప్రిన్సిపల్స్ ఉపాధ్యాయుల సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా శానిటేషన్ అంశంపై సచివాలయ సిబ్బంది ప్రత్యేక శ్రద్ద చూపించాలని ఆమె సూచించారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ట్రేనీ కలెక్టర్ మనోజ్, ఈఈ పిఆర్ జగదీష్, డిఇఒ వెంకటేశ్వర్లు వెనుకబడిన అధికారులు సంక్షేమ శాఖ జగదీష్, ఆర్‌సిలు సంబందిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## టిఎన్‌జిఓ భవనానికి మంత్రి కొండా సురేఖ శంకుస్థాపన



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** జనగామ జిల్లా కేంద్రానికి సమీపంలోని యశ్వంతాపూర్ గ్రామ పరిధిలో బిఆర్‌ఎస్ కార్యాలయానికి పక్కనే ఉన్న 840 గజాల స్థలంలో నిర్మాణం చేయనున్న టిఎన్‌జిఓ నూతన భవనానికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ భూమి పూజలో జనగామ ఎంఎల్‌ఏ పల్లా రాజేశ్వర్ రెడ్డి, స్టేషన్‌ఘనపూర్ ఎంఎల్‌ఏ కడియం శ్రీహరి, మార్కెట్ ఛైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ టిఎన్‌జిఓ నాయకులు పాల్గొన్నారు. అనంతరం శ్రీ సత్యసాయి కన్వెక్షన్ హాల్‌లో జరిగిన సభలో స్థానిక ఎంఎల్‌ఏ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, టిఎన్‌జిఓ, జేఏసి ఛైర్మన్ మారం జగదీశ్వర్, మసైని ముజిల్ పాల్గొని మాట్లాడారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ టిఎన్‌జిఓలకు తాను అండగా ఉంటానన్నారు. రెండు పర్యాయాలు తనను ఎంఎల్‌సిగా గెలిపించడంతో ఎంతో కృషి చేశారని, వారి సమస్యలపై బిఆర్‌ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లలో వాటిని పరిష్కరించేందుకు పలు మార్లు కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లానన్నారు. టిఎన్‌జిఓ భవనానికి సిడిఎఫ్ నిధులతో పాటు తన వ్యక్తిగతంగా ఆర్థిక సహాయం చేస్తానన్నారు. జగదీశ్వర్ మాట్లాడుతూ జనగామ జిల్లాలో టిఎన్‌జిఓ ఎంతో భలంగా ఉందన్నారు. అధ్యక్షులు ఖాజీ షరీఫ్ నాయకత్వంలో అనేక మంది సంఘానికి అండగా ఉన్నారన్నారు. టిఎన్‌జిఓల ప్రధాన సమస్య ఇంటి స్థలాల స్థానకు ప్రత్యేకంగా కృషి చేస్తామన్నారు. సంఘంగా మరింత బలంగా నడపాలని సూచించారు.గతంలో ఎన్ని ఆటంకాలు ఎదురైనప్పటికీ భవన నిర్మాణం కోసం ఖాజా షరీఫ్ చేసిన ప్రయత్నం గొప్పదన్నారు. భూమిని కేటాయించిన ప్రభుత్వానికి, మంత్రులు, ఎంఎల్‌ఏలు, జిల్లా కలెక్టర్‌కు అభినందనలు తెలిపారు. భవనాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్, అదనపు కలెక్టర్లు రోహిత్‌సింగ్, పింకేష్‌కుమార్, మున్సిపల్ ఛైర్మన్ పోకల జమున, టిఎన్‌జిఓ యూనియన్ జిల్లా కార్యదర్శి పెంఎల శ్రీనివాస్, జిల్లా మాజీ అధ్యక్షులు రాజయ్య, గెజిటెడ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, టిఎస్ యూటిఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్, శ్రీనివాసరావు, ఆసల శ్రీనివాస్, వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం



**ప్రజాపక్షం/తరిగొప్పుల:** గత ప్రభుత్వాలు అభివృద్ధిని మరిచాయని కాంగ్రెస్ వచ్చిన సంవత్సరంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వగల బోయిన యాదగిరి అన్నారు. డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు వగలబోయిన యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అక్కరాజుపల్లి నుండి అమ్మాపురం, తరిగొప్పుల నుండి నరసింగాపూర్ వరకు బీటీ రోడ్డు మంజూరు కొరకు గ్రామంలో ఉన్న మట్టి రోడ్డును పరిశీలించారు. త్వరితగతిన పనులు చేపడతామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షులు మంద చంద్రయ్య, మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఎడ్ల నవీన్‌కుమార్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** యోగాతో సం పూర్ణ ఆరోగ్యం లభిస్తుందని జనగామ జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని ధర్మకంచె మినీ స్టేడియంతో యోగా, ఫిజికల్ యాక్టివిటి నిర్వయించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ మాట్లాడుతూ యోగా వలన మానసిక పరిపకవ్వతో పాటు శారీరక ఆరోగ్యం సిద్దిస్తుందన్నారు. యోగా ఒక్కరోజుతో పరిమితం కాదని, సంపూర్ణ ఆరోగ్యానికి ప్రతి ఒక్కరు నిత్యం యోగా సాధన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివైఎస్కొ వెంకట్‌రెడ్డి, డిపిఓ రామారావునాయక్, యోగా ఇన్‌స్టక్టర్ సంగీత మాధురి వాకర్స్, స్పోర్ట్ పర్సన్స్ పాల్గొన్నారు.

## బాల్య వివాహాల వల్ల ఎన్నో అనర్థాలు



**ప్రజాపక్షం/పాపన్నపేట ః–** బాల్య వివాహాల వల్ల సమాజంలో ఎన్నో అనార్థాలు జరుగుతున్నాయని విజన్ సొసైటీ ఆర్గనైజర్ కరాటే రవి అన్నారు. ఆయన శుక్రవారం పాపన్నపేట ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బాల్య వివాహాలు బాల కార్మికులు బాలికల వేధింపులు బాలల అక్రమ రవాణా అనే విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం వెంకటేశం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బాలల అక్రమ రవాణా పట్ల అప్రమత్తం



**ప్రజాపక్షం/వేలేరు :** బాలల అక్రమ రవాణా పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని ఎ హెచ్ టియూ వరంగల్ (యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్) సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.వెంకన్న అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా వేలేరు మండల కేంద్రంలోని సేయింట్ ఫ్రాన్సిస్ హైస్కూల్ లో ఫాదర్ కిరణ్ ఆద్వర్యంలో జరిగిన సేవ వెల్ఫేర్ సొసైటీ వరంగల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడిన అవగాహన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పలు సూచనలు చేశారు. అపరిచిత వ్యక్తులు అనుమానాస్పద వ్యక్తులు కనపడితే ముందుగా తల్లి దండ్రులకు తెలియజేయాలని చదువుకుంటున్న పాఠశాలలో తోటి విద్యార్థులు అసభ్యంగా ప్రవర్తిస్తే వెంటనే ఉపాధ్యాయులకు పిర్యాదు చేయాలని,సామాజిక మాధ్యమం పట్లజాగ్రత్తగా మెదలాలని కోరారు. విశిష్ట అతిథిగా హాజరైన మాజీ సిడబ్ల్యూ సి చైర్ పర్సన్ అనితరెడ్డి మాట్లాడుతూ సామాజిక మాధ్యమం పట్ల జాగ్రత్తగా ఉండాలని విద్యార్థి దశలో ఉన్నప్పుడే చదువు పైనే దృష్టి సారించి జీవిత లక్ష్యాలను ఎంచుకోని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఎఫ్ఎంఎం పిఆర్వో శ్రీకాంత్ మాట్లాడుతూ బాలల హక్కులు,రక్షణ విద్య హక్కుల గురించి విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు.కార్యక్రమాన్ని నిర్వహించిన సేవ వెల్ఫేర్ సొసైటీ నిర్వాహకులకు అతిదులకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఫాదర్ కిరణ్ ధన్యవాదాలు తెలిపి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సేవ వెల్ఫేర్ సొసైటీ ప్రదాన కార్యదర్శి అయిత ఉషాభాస్కర్, సిఆర్ఎఫ్ కో ఆర్డినేటర్ పి.సురేందర్, ఎఫ్ఎమ్ఎమ్ డైరెక్టర్ సిస్టర్ సహాయ శిరీష, చామంతి, నిఖిత, నిర్మల, పాఠశాల సిబ్బంది తదితర స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలి



**ప్రజాపక్షం/కౌడిపల్లి :** ఆటో డ్రైవర్ల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతు రాష్ట్ర పిలుపులో భాగంగా డిసెంబర్ 7 వ తేదీన జిల్లాలోని అన్ని మండలాల పరిధిలో ప్రదర్శనలు, నిరసనలు జయప్రదం చేయాలని సీఐటీయు జిల్లా కోశాధికారి కె.నర్సమ్మ పిలునిచ్చారు. కౌడిపల్లి మండల కేంద్రంలోని అన్ని ఆటో అడ్డాల దగ్గర ఆటో బందు విషయాలు తెలియజేస్తూ కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు మహాలక్ష్మి పేరుతో ఉచిత బస్సు సౌకర్యం కల్పించాక ఆటో కార్మికుల జీవన ఉపాధి కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన వారిని ఆదుకుంటామని స్వయానా ముఖ్యమంత్రి చెప్పిన మాటలు ఏమయ్యాయని ప్రశ్నించారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఆటో కార్మికుల కు ఏమి న్యాయం చేయలేదు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అయినా ఏమి చేయడం లేదన్నారు. ట్రాన్స్పోర్ట్ కార్మికులకు ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని అనేక సార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లిన ఏమాత్రం స్పందించడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటో కార్మికుల కు సంవత్సరానికి రూ.12,000/ లు చెల్లిస్తామన్నారు. మాట గాలికొదిలేసి అన్యాయం చేస్తున్నారన్నారు. ఆటో కార్మికుల కు సంవత్సరానికి రూ.15,000/ చెల్లించాలని, ఆటో, రవాణా రంగ కార్మికుల కు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఆటోలకు థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలని, యక్సిడెంట్ భీమా రూ.10 లక్షలకు పెంచి సాధారణ మరణలాకు వర్తింప జేయాలన్నారు. 50 సంవత్సరాలు నిండిన డ్రైవర్లకు వృద్యాప్త పిన్షన్ ఇవ్వాలని, తదితర డిమాండ్లపై ఆటో ధర్నాలు, ప్రదర్శనలు జిల్లాలోని అన్ని మండలాల లో 7వ తేదీన అందరూ ఆటో కార్మికులు పాల్గొని మన డిమండ్లు ప్రభుత్వానికి తెలిసేలా ఆటో కార్మికులు అందరూ హెచ్చరించేలా అందరూ తప్పకుండా పాల్గొని జయప్రదం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు భూమయ్య, పాషా తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి

### స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి
### కార్యకర్తలకు అండగా కాంగ్రెస్ పార్టీ
### జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్





**ప్రజాపక్షం/వెల్దుర్తి:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ తోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ అన్నారు. మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో భారతరత్న డా॥ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వెల్దుర్తి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ర్యాలీగా వెళ్లి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం నిర్వహించిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, ప్రజాపాలన ప్రజా విజయోత్సవల సమన్వయకర్త జూలకంటి ఆంజనేయులు అనంతరం బాలాజీ మీనీ ఫంక్షన్ హాల్లో గత సంవత్సర కాలంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల, సంక్షేమ పథకాల గురించి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బిఆర్ఎస్ తన 10 సంవత్సరాల పాలనలో చేయలేని ఎన్నో సాహసోపేత నిర్ణయాలను, ఎన్నో పనులను సీఎం రేవంత్ రెడ్డి నేడు అవలీలగా చేస్తూ, బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన విధ్వంస పాలనను పునర్నిర్మాణం వైపు, అభివృద్ధి వైపు తీసుకువెళ్లేలా అడుగులు వేస్తున్నారు. ఏడాది పాలనలో సంపూర్ణ సహకారంతో రెండో సంవ్సరంలోకి అడుగుపెడుతున్నారన్నారు. రాష్ట్రంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అవినీతి రహిత పాలనను అందిస్తున్నారని వారు అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకున్న బీఆర్ఎస్ నాయకులు, నేడు ఎమ్మెల్యేల చేరికపై కాంగ్రెస్ పై ఆరోపణలు చేయడం హాస్యాస్పదమన్నారు. ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ పట్ల విశ్వాసంతో ఉన్నారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తమ తమ గ్రామాలలో అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడంతో స్థానిక సంస్థల్లో సైతం ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి వెల్దుర్తి మండల అధ్యక్షులు మహేష్ రెడ్డి, కిష్టా గౌడ్ జగ్గా శంకర్ గౌడ్ అవుసుల మల్లేష్, నర్సాపూర్ మండల ఒబీసీ సెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్, ముక్తా భాయ్, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జివో 317 ను రద్దు చేయాలి



**ప్రజాపక్షం/నిజాంపేట్:** స్థానికతను ఆధారంగా చేసుకుని ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో జీవో 317 కారణంగా చాలా మంది ఉపాధ్యాయులు, ఉద్యోగులు పక్క జిల్లాలకు కేటాయింపబడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికారంలోకి వచ్చిన 48 గంటల లోపల 317 జీవోను రద్దు పరుస్తామని తెలియజేశారు. ఇచ్చిన మాట ప్రకారం 317 జీవో ను రద్దు పరచి ఉద్యోగ, ఉపాధ్యాయులు అందరిని స్థానిక జిల్లాలకు కేటాయించవల్సిందిగా తపస్ మెదక్ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు సుకన్య ప్రభుత్వాన్ని కోరినారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాంపూర్ ప్రధానోపాధ్యాయులు పద్మారెడ్డి, ఉపాధ్యాయులు అర్జున్, చంద్రకాంత్, నరేష్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రసాద్ ట్రస్ట్ సేవలు అభినందనీయం



**ప్రజాపక్షం/శివ్వంపేట :** ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలగా, నిస్వార్థంగా సేవలందిస్తున్నామని ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్, అశోక్ ఎడ్యూకేషనల్ సోసైటీ చైర్మన్, హైకోర్టు న్యాయవాది జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ అన్నారు. అశోక్ ఎడ్యూకేషనల్ సోసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని పాంబండ ఉన్నత పాఠశాల విద్యార్థులకందరికి చలికాలం స్వేట్టర్లు శివకుమార్ గౌడ్ చేతులమీదుగా అందజేశారు. ఈసందర్బంగా శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ 2004లో ప్రసాద్ ట్రస్ట్ ఏర్పాటు చేసిన నాటి నుండి నేటి వరకు కూడ ఎన్నో రకాలుగా సేవలందిస్తున్నామని, అశోక్ ఎడ్యూకేషనల్ సోసైటీ ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు సహాయ, సహకారలను అందిస్తున్నమన్నారు. గొప్ప గొప్ప జాతీయ నాయకులు కూడ ప్రభుత్వ పాఠశాలలో చదివి పైకొచ్చిన వారేనని, మిమ్మల్ని మీరు తక్కువ అంచనా వేసుకోకుండా ఆత్మ స్థైర్యంతో చదివి ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆయన సూచించారు. జ్ఞానం అన్నిటికి మూలమని, ఆధ్యాత్మిక మరింత ముఖ్యమని ఆయన అన్నారు. జ్ఞానం అజ్ఞానాన్ని తొలగిస్తే, ఆధ్యాత్మికత చెడు వైపు వెళ్ళనీయదని ఆయన వివరించారు. గత విద్యా సంవత్సరం మండలంలో పదో తరగతిలో మెరిట్ మార్కులు సాధించిన 40 మంది విద్యార్థులకు ప్రసాద్ ట్రస్ట్, అశోక్ ఎడ్యూకేషనల్ సోసైటీ ద్వారా నగదు ప్రోత్సాహం అందజేశామని ఆయన గుర్తు చేశారు. ఈసంవత్సరం కూడ పదిలో గ్రేడ్ వన్ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహం అందించడంతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులకు కూడ సహాయం అందించాలని నిర్ణయించామని, అందుకు విద్యార్థులు కష్టపడి చదివి పదిలో అత్యధిక మార్కులు సాధించాలని ఆయన సూచించారు. పాఠశాల విద్యార్థులకు అడిగిన వెంటనే కాదనకుండ చలికాలం స్వేట్టర్లు అందించిన దాత శివకుమార్ గౌడ్ ను పాఠశాల ఉపాధ్యాయ బృందం పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగినది. ఈకార్యక్రమంలో పాఠశాల ఎచ్ఎం మోహనరావు, ఉపాధ్యాయులు వామన శర్మ, శ్రీధర్ రావు, వేణుగోపాల్ రెడ్డి, సదన్ కుమార్, చెన్నానాయక్, జగదీశ్వర్, శ్రీవాణి,విశ్వశ్రీ లా ఛాంబర్స్ సిబ్బంది రాజేందర్ రెడ్డి ( చిన్నా ),విద్యార్థులు పాల్గొన్నారు.

## మహనీయుడు అంబేద్కర్



**ప్రజాపక్షం/తరిగొప్పుల:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మహనీయుడని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఎమ్మెల్యే నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన కృషిని కొనియాడారు. ఆయన ఆశయ సాశనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బారాస మండల అద్యక్షుడు పింగిలి జగన్మోహన్‌రెడ్డి, అధికార ప్రతినిధి చిలువేరు లింగం, దామెర ప్రభుదాస్, భూక్య జుంలాల్ నాయక్, ఏడెల్లి శ్రీనివాస్‌రెడ్డి, జొన్నగోని సుదర్శన్, సంజీవులు, సుధీర్, జైపాల్, రాజారాం, తదితరులు పాల్గొన్నారు.

# జివో 317 ను వెంటనే రద్దు చేయాలి

## పోస్టర్ ఆవిష్కరణ





**ప్రజాపక్షం/నెక్కొండ:** గత మూడు సంవత్సరాల క్రితం జీవో 317 జీవోను తీసుకు వచ్చిన ఆనాటి ప్రభుత్వం దీంతో ఈ జీఓ వల్ల అర్హత ఉన్నా కూడా స్థానికత కోల్పోవుటకు కారణమైన అశాస్త్రీయంగా తీసుకువచ్చిన జీవోను రద్దు చేయాలంటూ మూడు సంవత్సరాల నుండి రాష్ట్ర 317 జీవో జేఏసీ వివిధ సందర్భాలలో ప్రభుత్వానికి వినతి పత్రాలు ఇస్తూ నిరసన తెలియజేస్తున్నది. ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం జీవోను రద్దుచేసి తెలంగాణ బిడ్డలకు న్యాయం చేయాలని, అందులో భాగంగా ఈనెల 8న హైదరాబాద్ ధర్నా చౌక్ లో నిరసన కార్యక్రమ పోస్టర్ను వరంగల్ జిల్లా నెక్కొండ మండల 317 జీవో వ్యతిరేక జేఏసీ పోస్టర్ను ఆవిష్కరించింది. వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని కార్యదర్శిలు పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ఉపాధి హామీ సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బంది మండల పరిషత్ అధికారులకు ఒక వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి సదానందం, ఉపాధి హామీ ఎపిఓ జాకబ్,, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

**ప్రజాపక్షం/కమలాపూర్:** కమలాపూర్ మండలం వంగపల్లి గ్రామంలో పెనుకుల రమేష్ అనే రైతుకు చెందిన ఎద్దు విద్యుత్ షాక్ తో మృతి చెందింది. వివరాల ప్రకారం.... ఎద్దు రైతు పొలంలో మేస్తూ ఉండగా ప్రమాదవశాత్తు విద్యుత్ తీగ తగలంతో ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది. సుమారు 80 వేల రూపాయల విలువ చేసే ఎద్దును కోల్పోవడంతో రమేష్ తీవ్ర దిగ్భ్రాంతి చెందాడు. ఈ ఘటన స్థానిక వర్గాలను కూడా ఆందోళనకు గురి చేసింది. సంఘటన గురించి స్థానిక అధికారులకు సమాచారం అందించారు. విద్యుదాఘాతం కారణాన్ని తెలుసుకోవడానికి దర్యాప్తు జరిపి రైతుకు ఎద్దు నష్టపోయినందుకు పరిహారం చెల్లించాలని కోరారు.

# పారా త్రో బాల్ లో బంగారు పథకం

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** జయశంకర్ జిల్లా పలిమెల మండలానికి చెందినకావేరి జ్యోతి పారా త్రోబాల్ పోటీల్లో పాల్గొని బంగారు పథకం సాధించడం పట్ల పలిమెల మాజీ సర్పంచ్,బిఆర్ఎస్ నాయకుడు జవ్వాజి పుష్పలత తిరుపతి హర్షం వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఇటీవల నిర్వహించిన వికలాంగుల పారా త్రోబాల్ పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచి కంబోడియాలో నిర్వహించిన అంతర్జాతీయ పారా త్రోబాల్ పోటీలకు ఎంపికైన జ్యోతి పోటీల్లో భారత దేశం తరుపున ప్రాతినిధ్యం వహించి బంగారు పథకం సాధించిందని అన్నారు.ఈ సందర్భంగా పలిమెల గ్రామస్థులు బంధువులు అభినందనలు తెలిపినట్లు వివరించారు.

# పిహెచ్‌సిలను తనిఖీ చేసిన జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** ములుగు మండలంలోని రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల మల్లంపల్లి, పందికుంట, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కేంద్రాలను జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల పరిధిలోని వారికి, అర్హులైన వారందరికి, సికిల్‌సెల్ పరీక్షలు నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. నిన్న జాతీయ కార్యక్రమాల్లో లక్ష్యాల సాధనలో నిర్లక్ష్యం చేస్తే శాఖాపరమైన చర్యలు ఉంటాయని సిబ్బందికి తెలిపారు. అటు తర్వాత అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి పిల్లల గురించి ఆరా తీసి అంగన్‌వాడీ పిల్లలకు బాలమృతం, పోషకాహార ఆహారాన్ని అందించాలని, పోషకాహార ప్రాముఖ్యతపై పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి ఆరోగ్యవంతులైన పిల్లలుగా తీర్చిదిద్దాలని అంగన్‌వాడీ టీచర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా తల్లి ఆరోగ్యం, పోషకాహార ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్, రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ప్రసాద్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టులు అప్రజాస్వామ్యం



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** బిఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టులు అప్రజాస్వామ్యమని జిల్లా నాయకులు పోరిక గోవింద్ నాయక్ అన్నారు. శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులైన జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్, మాజీ సర్పంచ్‌లు సానికొమ్ము శిరీష, ఆదిరెడ్డి, ముడుతనపెల్లి మోహన్, మాజీ ఉప సర్పంచ్ కొమురారెడ్డి, తదితరులను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ మాట్లడుతూ హైదరాబాద్‌లో మాజీ మంత్రి హరీష్‌రావుని పోలీసులు ఎలాంటి సరైన కారణం చెప్పకుండా అక్రమ అరెస్టు చేసి నగరంలోని వివిధ పోలీస్‌స్టేషన్‌లకు తిప్పుతూ బిఆర్ఎస్ నాయకులపైన పోలీసుల తీరు ప్రజాస్వామ్య పద్ధతికి విరుద్ధంగా ఉందని అంతేకాకుండా ఎంఎల్ఏ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎంఎల్‌సి కవిత తదితర నాయకులను గచ్చిబౌలి స్టేషన్‌లో నిర్బంధించిన తీరు అన్యాయమని, ఇలాంటి చర్యలు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో పోలీస్‌స్టేషన్‌కు కంప్లైంట్ చేయడానికి పోతే కంప్లైంట్ చేయడానికి వచ్చిన వ్యక్తి పైన కేసులు పెట్టడం, స్టేషన్‌లో ఉన్న వారిని కలవడానికి వెళితే అక్రమంగా నిర్బంధించడం జరుగుతుందని, రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం మంచి పద్ధతి కాదని, రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రజా పాలన కాకుండా ఇందిరమ్మ ఎమర్జెన్సీ పాలన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నడిపిస్తుందని అన్నారు.

# శిశు సంక్షేమ శాఖ నుంచి అందిస్తున్న సేవలను బాలికలకు అవగాహన



**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి :** జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ మహిళ సాదికారిత కేంద్రం ఆద్వర్యంలో బేటీ బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సంగారెడ్డి మహిళ పోలీస్ స్టేషన్ ను కిశోర బాలికలు సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారిని కె లలిత కుమారి మాట్లాడుతూ బాలికలు శిశు సంక్షేమ శాఖ నుంచి అందిస్తున్న సేవలను ,అవగాహన కార్యక్రమాలను ఉపయోగించుకోవాలని ఏదైన సమస్యలు వచ్చినప్పుడు ప్రతి ఒక్కరికి అండగా ఉంటాం అని తెలియజేయడం జరిగింది. సరైన పోషకాహారం తీసుకుని మంచి ఆరోగ్యంతో పాటు విద్యను అభ్యసించి ఉన్నత అభివృద్ధి సాధించాలని సూచించారు. హెల్ప్ లైన్ నెంబర్లు 1098,181 ని అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ సిఐ ప్రమీల మాట్లాడుతూ వారు చేస్తున్నసేవలను ,చట్టాలను శిక్షలను వివరించారు. 18 సంవత్సరాలలోపు బాలబాలికలు విద్య మీద దృష్టి పెట్టాలి, అని సోషల్ మీడియా వంటి వాటికి దూరంగా ఉండాలని తెలియజేశారు. 100 నెంబర్ నీ ఉపయోగించుకోవాలి అని సూచించారు. భవిష్యత్ కోసం ప్రణాళికలు వేసుకొని ముందుకు సాగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ సునీత భాయి, జిల్లా మహిళా సాధికారిత , కేంద్రం సమన్వయ కర్త పల్లవి సఖి సి.ఏ కల్పన , స్కూల్ సిబ్బంది ,విద్యార్థులు భరోసా సమన్వయ కర్త దేవా లక్ష్మి , పోలీస్ ఉమెన్ శాఖ సంబందించిన అదికారులు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారిని కె. లలిత కుమారి ,విద్యార్థినలు భరోసా సెంటర్ సందర్శించారు.

# దేవాలయాలను రక్షించడంలో ప్రభుత్వం విఫలం

**ప్రజాపక్షం/కమలాపూర్:** హిందూ దేవాలయాలను రక్షించడంలో తెలంగాణ ప్రభుత్వం విఫలం చెందిందని బిజెపి మండల అధ్యక్షులు అశోక్ రెడ్డి తెలిపారు. కమలాపూర్ మండలం శనిగరం గ్రామంలోని మడలేశ్వర ఆలయాన్ని బిజెపి నేత కట్కూరి అశోక్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా గుర్తు తెలియని వ్యక్తులు దేవతా విగ్రహాలను ధ్వంసం చేశారు. అశోక్ రెడ్డి స్థానిక హిందూ భక్తులతో మాట్లాడి ఘటన పై సమాచారం సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... శ్రీ మడలేశ్వర ఆలయంలో రాత్రి దుండగులు విగ్రహాలను శిరచ్చేదనం చేసి ఎక్కడికి అక్కడ విరగొట్టిన దృశ్యాలు కనబడ్డాయని, ఈ విధ్వంసం సాధారణ దొంగల పనే కాదని, హిందువుల మనోభావాలను దెబ్బతీసే ప్రయత్నమని అనుమానం వ్యక్తం చేశారు. శనిగరం గ్రామంలో గత నెల రోజుల క్రితం శ్రీ రాములవారి దేవాలయంలో పంచలోహ విగ్రహాలను దొంగలించారని, అదే విధంగా వేణుగోపాల స్వామి ఆలయంలో పట్టు వస్త్రాలను దొంగలించారని పేర్కొన్నారు. అంబాల గ్రామంలోని పెద్దమ్మ తల్లి ఆలయం కూడా గత రెండు నెలల క్రితం చోరీ జరిగిందని, ఈ విధంగా వరుస సంఘటనలు జరుగుతున్నాయి. కమలాపూర్ మండలంలో నిఘా వ్యవస్థ విఫలమైనట్లుగా ప్రజలు భావిస్తున్నారని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికి నుంచి హిందూ దేవాలయాల పై వరుస దాడులు జరుగుతున్నాయని ఆయన సూచించారు. హిందూ దేవాలయాలు, భక్తుల రక్షణకు తెలంగాణ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. హిందూ ప్రార్థన స్థలాలను పరిరక్షించేందుకు భక్తుల భద్రతకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ముస్లింను ఆదుకుంటామని హామీ ఇచ్చినట్లుగానే రాష్ట్రంలోని హిందువులకు రక్షణ కల్పించాలని అశోక్ రెడ్డి డిమాండ్ చేశారు. హిందూ దేవాలయాలు, భక్తుల పై దాడులు జరగకుండా ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కాందూరి శ్రీనివాస్, వరికోల్ రాజేందర్, గూడూరు ప్రసాద్, బండి వపన్, జునుగారి రాజేందర్, మిట్టపల్లి శరత్, తోట జయశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక భద్రత పథకంపై అవగాహన




**ప్రజాపక్షం/ఏటూరు-నాగారం:** ఏటూరునాగారం మండలంలోని గుర్రాలబావి గ్రామం, ఆల్లవారి ఘనపూర్ గ్రామ పంచాయతీ గ్రామస్తులకు సామాజిక భద్రత పథకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో హ్యాండ్ ఇన్ హ్యాండ్ ఇండియా జిల్లా కోఆర్డినేటర్ స్వప్న మాట్లాడుతూ 18 నుండి 70 సంవత్సరాల వరకు ప్రతి ఒక్కరూ బీమాకు అర్హులని, ప్రతి ఒక్కరు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా కల్పిస్తున్న జీవన జ్యోతి యోజన్, సురక్ష భీమా యోజనను ఉపయోగించుకోవాల్సిందిగా కోరారు. ఈ సమావేశంలో పంచాయతీ సెక్రటరీ వినోద్, అంగన్‌వాడీ టీచర్, స్కూల్ టీచర్, హ్యాండ్ ఇన్ హ్యాండ్ ఇండియా కోఆర్డినేటర్ శ్రీరాములు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# చల్వాకలో పెస గ్రామసభ




**ప్రజాపక్షం/ఏటూరునాగారం:** గిరిజనులకు రెండు పంటలు పండించుటకు గిరివికాస్ పథకం ద్వారా బోర్లు వేయాలని పేసా గ్రామసభ ఏకగ్రీవంగా తీర్మిణించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని చల్వాకలో పెసా గ్రామసభ ఏర్పాటు చేశారు. గ్రామసభకు కుల ఆచార, సాంప్రదాయ గ్రామ పెద్ద సభధ్యక్షత వహించగా ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ 73,74 రాజ్యాంగ సవరణ పెసా చట్టం ద్వారా హక్కులు, చట్టాలు, సాంప్రదాయాలను కాపాడుకోవాలన్నారు. అనంతరం ఎజెండా అంశాలు తీర్మాణాలు గిరివికార బోర్లు, సిసి రోడ్లు, డ్రైయినేజీ, త్రి పేస్ కరెంట్ మంజూరు చేయాలని, నిరుపేద గిరిజన కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, ఎస్‌టి కమ్యూనిటీ హాల్, సాగు భూములకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టా ఇవ్వాలని, చల్వాక పెద్ద చెరువును మరమ్మత్తు చేసి, జంపన్న వాగుపై లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఉమ్మడి పంచాయతీ పరిధిలోని 6 చెరువులకు నీటిన పంపింగ్ చేయాలన్నారు. గుడుంబా, బెల్టు మద్యం షాపులను రద్దు చేయాలన్నారు. మొత్తం 20 రకాల అంశాలను ఎజెండాగా తీసుకొని ఏకగ్రీవంగా తీర్మాణించుకొన్నారన్నారు. ఈ కా ర్యక్రమంలో మాజీ సర్పంచ్ చింత రమేస్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మేడం, బుచ్చిమల్లు ఇరిగేషన్ పంచాయతీ కార్యదర్శి సందీప్, పెసా ఉపాధ్యక్ష, కార్యదర్శి తాటి విజయ్ కుమార్, చాట్ల వేణుగోపాల్, మొబిలైజర్ వాసం రాంబాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# శ్రీరాముల శ్రీనివాస్ మెమోరియల్ అవార్డు అందజేత

**ప్రజాపక్షం/నల్లబెల్లి :** సమాజ సేవలో ప్రతి ఒక్కరు ముందుండి ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను అందించాలని వరంగల్ జిల్లా నల్లబెల్లి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి అన్నారు . శుక్రవారం మండల కేంద్రంలో శ్రీరాముల శ్రీనివాస్ మెమోరియల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక సేవ కార్యక్రమాలపై ఉమ్మడి జిల్లా స్థాయి పోటిలు నిర్వహించగా ములుగు జిల్లా వెంకటపూరం మండలంలోని లక్ష్మిదేవిపేట గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఎండి సర్వర్ అహ్మద్ ఎంపికైనారు . శ్రీరాముల శ్రీనివాస్ మెమోరియల్ అవార్డును ఎంపికై ఎండి సర్వర్ అహ్మద్‌ను శాలువతో సన్మానించి 10 వేల 116 నగదు పురస్కరం అందించి మెమోంటోతో సత్కరించారు . ఈ సందర్బంగ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి మాట్లాడుతూ నల్లబెల్లి మండలంలోని నారక్కపేట గ్రామానికి చెందిన దివంగత ఎస్ఐ శ్రీరాముల శ్రీనివాస్ జ్ఞాపకార్థం ఆయన సేవలను కొనియడుతూ ప్రత్యేకంగా మెమోరియల్ స్థాపించి సేవ కార్యక్రమాలు చేయడం అభినందించ విషయమన్నారు . శ్రీరాముల శ్రీనివాస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట ఎస్ఐగా విధులు నిర్వహిస్తు ఆత్మహత్య చేసుకున్నారని చెప్పారు . నిరుపేద కుటుంబంలో పుట్టిన శ్రీరాముల శ్రీనివాస్ ఎప్పుడు ప్రజల పక్షాన నిలబడే వారని ప్రజలకు చేసిన సేవలను దృష్టిలో పెట్టుకోని దళిత విధ్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య కార్యక్రమాలు చేపట్టడం పట్ల అభినందించారు . ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మాజీ సర్పంచు నానబోయిన రాజారాం ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొత్తపెల్లి కోటిలింగాచారి , ఊడుగుల ప్రవీణ్ ,గందె శ్రీనివాస్‌గుప్త ,పరికి కోర్నెల్ ,పులి రమేష్ ,బొట్ల నరేష్ తదితరులు పాల్గోన్నారు .

## డ్రగ్స్ రహిత జిల్లాగా చేద్దాం



**ప్రజాపక్షం/కొహెడ:** డ్రగ్స్ రహిత జిల్లాగా చేద్దామని కొహెడ ఎస్ఐ అభిలాష్ అన్నారు. సిద్దిపేట జిల్లా కొహెడ మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో, వివిధ ప్రాంతాలలో డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి నార్కోటిక్ డ్రాగ్స్‌తో తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా కొహెడ ఎస్ఐ అభిలాష్ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ఈ తనిఖీలు నిర్వహించడం జరిగిందని, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, మత్తు కలిపిన చాక్లెట్స్ ఎవరైనా కలిగి ఉన్నా, అక్రమంగా రవాణా చేసిన పాన్ షాప్‌లలో ఇతర షాపులలో అమ్మిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.గంజాయి ఇతర మత్తు పదార్థాలు ఎవరైనా కలిగి ఉన్నా, అమ్మిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

## ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



**ప్రజాపక్షం/పాలకుర్తి:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణా కమిటి చైర్మన్, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ ఏడాది పాలన వైఫల్యాలపై బీజేపీ ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్ చౌరస్తా నుండి జనగామ రోడ్డు, గుడివాడ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ సభాధ్యక్షత వహించగా ధర్మారావు హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు చేసి గద్దెనెక్కి ఏడాది కావస్తున్నా ఈనాటికి హామీల అమలులో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. అతి తక్కువ కాలంలో ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుని అభాసుపాలవుతుందన్నారు. నిరుద్యోగ భృతి, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు రూ.2500, రైతులకు రైతు భరోసా, వ్యవసాయ కూలీలకు రూ.12వేలు, యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటువంటి అనేక ఉచిత హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తూ ప్రజాపాలన విజయోత్సవాల పేరిట కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తుందన్నారు. బీజేపీ పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరుబాట పట్టబోతున్నారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రాంమోహన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బ రాజశేఖర్, జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్, రాములు, కోటేశ్వర్, రచ్చ కుమార్, మోడపల్లి సోమన్న, కమ్మగాని శ్రీకాంత్, నిరంజన్, సృజన్, నవీన్, మండల అధ్యక్షుడు దుంపల సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుశాఖలో హోంగార్డుల పనితీరు ప్రశంసనీయం



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** పోలీసు శాఖలో హోంగార్డుల పనితీరు ప్రశంసనీయమని ఆర్మడ్ రిజర్వు అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్ అన్నారు. ఎస్పి కిరణ్ ఖరే ఆదేశాలతో హోంగార్డు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఆర్మడ్ రిజర్వు ప్రధాన కార్యాలయంలో ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ శ్రీనివాస్ హాజరయి మాట్లాడారు. పోలీస్ శాఖలో ఒక భాగమై, పోలీసులతో సమానంగా నిరంతరం విధులు నిర్వర్తిస్తూ హోంగార్డులు అందిస్తున్న సేవలు కొనియాడదగినవని అన్నారు. విధినిర్వహణలో హోంగార్డ్ అంకిత భావంతో సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో బాధ్యతయుతమైన సేవలు అందిస్తున్నారని అన్నారు. నిత్యం క్రమ శిక్షణతో మెలుగుతూ పోలీసు శాఖ ప్రతిష్టను మరింత పెంచేలా విధులు నిర్వర్తించాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ, తమ కుటుంబ పరిరక్షణ కూడా చూసుకోవాలని హోంగార్డులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు నగేష్, రత్నం, ఆర్ఎస్ఐ సురేందర్ రెడ్డి, పోలీసు అధికారుల సంఘం నేత యాదిరెడ్డి, జిల్లా హోంగార్డులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన





**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** వర్ధన్నపేట నియోజక వర్గ అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నడుస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ 1వ డివిజన్ పరిధిలోని ముచ్చర్ల గ్రామంలో సుమారు రూ. 30 లక్షల నిధులతో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, మాజీ జడ్పీ చైర్మన్, వర్ధన్నపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ లకావత్ ధన్వంతి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే దశల వారీగా అన్ని డివిజన్లలోని విలీన గ్రామాలభివృద్ధి లక్ష్యంగా సైడు డ్రైనేజీ, సీసీ రోడ్ల పనులు చేస్తున్నామని, రోడ్డు నిర్మాణ పనుల్లో స్థానిక కాలనీవాసులు ప్రభుత్వానికి సహకరించాలన్నారు. కాలనీల్లో ఎలాంటి సమస్యలున్నా నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 ఫోన్ చేసి సమస్యను నా దృష్టికి తీసుకవస్తే వీలైనంత త్వరగా పరిష్కారం చేసే విధంగా కృషి చేస్తానన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతీ ఒక్క హామీని కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా తీర్చుతుందన్నారు. త్వరలోనే ఇందిరమ్మ ఇళ్లతోపాటు కొత్త డిజిటల్ రేషన్ కార్డులు అందచేస్తామన్నారు. సంక్రాంతి పండుగ రోజున రైతు భరోసా ఇవ్వనున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ నాయకుల మాయ మాటలకు మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో 1వ డివిజన్ కార్పోరేటర్ వర్ధంగంటి అరుణ, టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్‌రావు, డివిజన్ అధ్యక్షుడు చిర్ర నరేశ్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు దేవరకొండ అనిల్, చిర్ర రాము, ముట్టెడ భరత్, ఐలయ్యతోపాటు నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**శివాలయ పునర్ నిర్మాణానికి ఎమ్మెల్యే కెఆర్ నాగ-రాజు శంకుస్థాపన**

మండలంలోని అనంతసాగర్ గ్రామంలో అనంత పద్మనాభస్వామి, శ్రీ రాజేరాజేశ్వరస్వామి దేవాలయ పునర్ నిర్మాణం కోసం శుక్రవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుతోపాటు మాజీ జడ్పీ చైర్మన్, వర్ధన్నపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ లకావత్ ధన్వంతి శంకుస్థాపన చేశారు. అనంతరం శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా అయ్యగారు వేద మంత్రాలతో ఎమ్మెల్యే, కోఆర్డినేటర్‌ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ లీగల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్‌రావు, ఆత్మకూరు ఏఎంసీ వైస్ చైర్మన్ తంగెళ్లపల్లి తిరుపతి, గ్రామ పార్టీ అధ్యక్షుడు చిలుక కుమార్, బండ చంటి, రామంచ దయాకర్, వట్టె శ్రీనివాస్‌రెడ్డి, వట్టె బుచ్చిరెడ్డి, రామంచ ఐలయ్యతోపాటు హసన్‌పర్తి మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాహిత్య సభలు విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** తెలంగాణ రచయితల సంఘం పదేళ్ల సాహిత్య సభలు ఈనెల 8న హైదరాబాద్‌లో రవీంద్రభారతిలో జరుగుతాయని తెలంగాణ రచయితల సంఘం ప్రతినిధులు వెల్లడించారు. తెరవే సాహిత్యసభల కరపత్రాన్ని సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో ఆసంఘం జిల్లా అధ్యక్షుడు పొన్నాల బాలయ్య, ప్రధాన కార్యదర్శి గంబీరావుపేట యాదగిరి, గౌరవ అధ్యక్షులు తోట అశోక్, కల్వకుంట రంగాచారిలు ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 8న రవీంద్రభారతిలో ఆదివారం సాహిత్య సభలు ప్రారంభమవుతాయని తెలిపారు.ఈ సభల్లో తెలంగాణ సాహిత్య అకాడమి మాజీ అధ్యక్షుడు నందిని సిధారెడ్డి, ఎంఎల్సి దేశపతి శ్రీనివాస్, ప్రొఫెసర్ కాశీం, ఆచార్య భుజంగరావు, వేణుగోపాలస్వామి, కొల్లపురం విమల, ఏనుగు నర్సింహారెడ్డి , మామిడి హరికృష్ణ శ్రీనివాస్‌రావులు తదితరులు పాల్గొంటారన్నారు. సభల్లోప్రధానంగా తెలంగాణ అస్థిత్వం సాహిత్యం వర్తమాన సందర్భం అనే అంశంపై సాహిత్య సభలు జరుగుతాయన్నారు. ప్రముఖ సాహిత్య కారులు సందేశాలు ఇస్తారన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన ప్రముఖ కవులతో కవి సమ్మేళనం జరుగుతుందన్నారు. ఈ సాహిత్య సభలకు జిల్లా ఉమ్మడి మెదక్ జిల్లా పరిధిలోని సంగారెడ్డి, సిద్దిపేట జిల్లా కవులు. రచయితలు. సాహిత్యకారులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు.

## అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** పెళ్లి భరత్ లలో అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ హెచ్చరించారు. శుక్రవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో లోని కాసిం పల్లె లో పెళ్లి భరత్ లో జరిగిన గొడవలో ఇద్దరిని రిమాండ్ కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూపాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కాసిపల్లి లో డిసెంబర్ 4 న రాత్రి 10 గంటల సమయంలో కాసింపల్లికి చెందిన పెండ్లి భరత్ లో జోరు రాజ్ కుమార్, జోరు సంతోష్ అనే ఇద్దరు పుట్ట సాగర్ తో గొడవపడి దాడి చేస్తుండగా పుట్ట సాగర్ తప్పించుకొని పుట్ట రవీందర్ ఇంటి వైపు వచ్చి తప్పించుకుని వెళ్లిపోయ దని, జోరు రాజకుమార్, జోరు సంతోష్ ఒక పథకం ప్రకారం రాయల్ ఎన్ఫీల్డ్ బండి పై పుట్ట రవీందర్ ఇంటిలోకి వచ్చి బూతులు తిట్టుతూ సాగర్ ను ఎక్కడ దాచినావురా అని వారి చేతిలో గల కత్తితో ఫిర్యాదుదారుడు పుట్ట రవీందర్ ను పొడిచి చంపే ప్రయత్నం చేశాడని, పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించి, దాడి చేసిన జోరు రాజకుమార్, సంతోష్ లను జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించడం జరిగిందని సీఐ తెలిపారు.

## బ్యాంక్ లోన్ ఆరోపణలు అవాస్తవం

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** బ్యాంక్ లోన్ పేరుతో తమ కుమారుడు పెద్దగోని రాజు గౌడ్ మోసం చేశాడని మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన పన్నీరు అనిత అనే మహిళ చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని రాజు తల్లిదండ్రులు పెద్దగోని ఉప్పలయ్య, స్వరూప తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో ప్రజాపక్షం ప్రతినిధితో వారు మాట్లాడుతూ మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన పన్నీరు అనిత అనే మహిళ తమకే తెలియకుండా తమ కుమారుడు రాజు వద్ద గత సంవత్సరం క్రితం విడుతల వారీగా రూ.14లక్షలు అప్పుగా తీసుకోవడం జరిగిందన్నారు. ఆమె తమ కుమారుని వద్ద అప్పు తీసుకున్నట్లుగా దానికి సంబంధించిన పూర్తి ఆధారాలు సైతం తమ వద్ద ఉన్నాయని వారు తెలిపారు. తమ కుమారుడు అనితకు చెప్పిన తరువాతనే ఆమె స్వయంగా సంతకం చేసిన చెక్కు తమ కుమారునికి ఇస్తేనే ఆమె అకౌంట్లో నుండి డబ్బులు డ్రా చేసినట్లు వారు తెలిపారు. అంతేగానీ ఆమెకు తెలియకుండా డబ్బులు డా చేసి తీసుకున్నామని చెప్పడం ఆశ్చర్యంగా ఉందన్నారు. తమ కుమారుని వద్ద తీసుకున్న అప్పు ఇవ్వకుండా ఉండడానికే కావాలనే తమ కుమారునిపై లేనిపోని ఆరోపణలు చేస్తూ పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టి మమ్మల్ని ఇబ్బందులకు గురిచేయాలని చూస్తుందని వారు తెలిపారు. అంతే తప్పఅనిత ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని వారన్నారు. తమ కుమారుని వద్ద మహిళ అప్పుగా తీసుకున్నట్లుగా ఆధారాలు తమ వద్ద ఉన్నాయని వాటిని పోలీసుల ముందు ఉంచుతామన్నారు. అనిత అనే మహిళ మీడియానే తప్పుదోవ పట్టించే విధంగా మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. ఇందులో మహిళ చెబుతున్న మాటల్లో నిజం ఏంటో, రాజు తల్లిదండ్రులు చెబుతున్న మాటల్లో వాస్తవాలు, అవాస్తవాలు ఏంటో పోలీసులు ధర్యాప్తులో తేలాల్సి ఉంది.

## గర్భిణీలకు నోటి ఆరోగ్య సంరక్షణ తప్పనిసరి

**ప్రజాపక్షం/వర్ధన్నపేట:** గర్భిణీ స్త్రీలకు నోటి ఆరోగ్య సంరక్షణ తప్పనిసరిగా పాటించాలని వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ రామ్మూర్తి అన్నారు. శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతినెల ప్రతి గర్భిణీ స్త్రీ నోటి సంరక్షణ తప్పనిసరి చేస్తూ దంత సంరక్షణ ప్రతి గర్భిణీకి అనే ప్రోగ్రాం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ, నోటిలో చిగుళ్ళు, పగుళ్ల సమస్యలు గర్భ దశలో పిండ ఎదుగుదలను నిరోధించి తక్కువ బరువు, నెలలు నిండనిదే ప్రసవాలు అయ్యే అవకాశం ఉందన్నారు. హార్మోన్ స్థాయి హెచ్చుతగ్గుల వల్ల గర్భిణీ స్త్రీలలో దంత సమస్యలు తీవ్ర రూపం దాల్చే అవకాశం ఉందన్నారు హాస్పిటల్ దంత వైద్యులు డాక్టర్ అపర్ణ, భరత్ రెడ్డిలను ఆస్పత్రి సూపరింటెంట్ అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు దంత సమస్యలు నివారించకుంటే పిండం ఎదుగుదల అనేక రుగ్మతల వచ్చే అవకాశం ఉందని పరిశోధనలు చెబుతున్నాయి అన్నారు. వర్ధన్నపేట డెంటల్ డిపార్ట్మెంట్ మెంట్ ప్రతి మూడు నెలలకు ఒకసారి కనీసం డెంటల్ చెక్ అప్ చేయించు కునే విధంగా పేషంట్లను ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా దంత వైద్యులు అపర్ణ, డాక్టర్ భరత్ రెడ్డిలు రామ్మూర్తిలు పూర్ణిమ చేతుల మీదుగా గర్భ స్త్రీలకు మౌత్ వాష్ లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నాయకులు బైండోవర్



**ప్రజాపక్షం/రాయపర్తి:** హైదరాబాద్ లో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు,బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే ల అక్రమ అరెస్ట్ కు వ్యతిరేకంగా ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసనకు రాష్ట్ర పార్టీ పిలుపు ఇచ్చిన నేపథ్యంలో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులను నిరసన కార్యక్రమానికి వెళ్లకుండా ముందస్తుగా పోలీసులు పోలీస్ స్టేషన్ లో బైండోవర్ చేశారు.బైండోవర్ అయిన వారిలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, మాజీ రైతు బంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ నయీమ్, మాజీ సర్పంచ్ కర్ర రవీందర్ రెడ్డి, మండల పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు అశ్రఫ్ పాషా, చందు రామ్, ఉబ్బని సింహాద్రి, ఎండీ మన్నాను తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో సమావేశం



**ప్రజాపక్షం/రేగోడ్:** మండల సరిషత్ కార్యాలయం లో స్పెషల్ ఆఫీసర్ మాల్లేష్ం అధ్వర్యంలో సమావేశం నిర్వహించారు 1011తేదీలో జరిగేసిఎం క్యాంప్ అల్లన్ లింకు ద్వారా ప్లేయర్స్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు రిజిస్ట్రేషన్ చేసుకోకుండా మధ్యలో పాల్గొన్నట్లయతే వారికి అవశం ఉండదు అని చెప్పారు క్రిడలు వాలీబాల్ కోక్కో క్రికెట్ లాంటి పోటీలు నిర్వహించినట్లు తెలిపారు గెలెలుపోందిన వారికి జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు ఈకార్యక్రమంలో ఎంపిడివో సీతారామవ్వ స్థానిక ఎస్సై పోచయ్య తాసిల్దార్ నరేష్ పంచాయతీ సెక్రెటరి తదితరులు పాల్గొన్నారు

## మృతుడి కుటుంబానికి పరామర్శ

**ప్రజాపక్షం/మంగపేట:** మండలంలోని బుచ్చంపేట గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త యాకాంతం కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు శుక్రవారం సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పగిడిపెల్లి వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాంరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టిపల్లి వెంకటేశ్వర్లు, హ్యూమన్ రైట్స్ చైర్మన్ బండ్ల జగన్ మోహన్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి మాసిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపెల్లి వీరస్వామి, బాసరికారి హరికృష్ణ, కొండల్‌రెడ్డి, రాచకొండ సోమయ్య, జంగం భానుచందర్, పల్లె శోభన్‌బాబు, యుగంధర్‌రెడ్డి, నక్క శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** మాజీ మార్కెట్ ఛైర్మన్ తుమికి రమేశ్‌బాబు సోదరుడు తుమికి సురేష్ బాబు అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు..



**ప్రజాపక్షం/బెజ్జంకి:** భారత రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలను గురువారం మండల కేంద్రంలో ఆయా పార్టీల నాయకులు,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిచారు.ఈ సంధర్భంగా అంబేద్కర్ విగ్రహనికి పూల మాలలు వేసి నివాలర్పించారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హద్దులు దాటిన పోలీస్ మాఫియా

**ప్రజాపక్షం/ నర్సంపేట :** పోలీస్ మాఫియా హద్దులు దాటిందని, అన్ని శాఖలు నిద్ర వస్తలో ఉన్నాయని నర్సంపేట మాజీ ఎంఎల్ఏ పెద్దిసుదర్శన్‌రెడ్డి విమర్శించారు. నర్సంపేట పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఏడాది గడిచిందని, అన్ని శాఖల పని తీరు గాడి తప్పిందని, కాంగ్రెస్ వ్యతిరేకత ఉంటే తప్పుడు కేసులు పెడుతున్నారన్నారు. అంబేద్కర్‌కు నివాళులు అర్పించే స్వేచ్ఛ లేదన్నారు. హైదరాబాదులో నుండి గ్రామీణ స్థాయి వరకు అరాచకాలు మొదలయ్యాయన్నారు. తప్పుడు కేసులు పెడితే ఊరుకునేది లేదని, నర్సంపేట లో పోలీస్ అరాచకాల పట్ల సిపికి రాతపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందని, విచారణ చేపిస్తా అన్నారు కానీ పట్టించుకోలేదని, దీంతో అరచకాలు పెరిగినాయన్నారు. గురువారం నిరసన చేపడితే అరెస్టు చేసి రాస్తారోకో చేసిన అందరి మీద కేసు పెట్టి, అర్ధరాత్రి జైలుకు పంపించారు. చట్టాన్ని వ్యతిరేకిస్తే కేసులు పెట్టొచ్చు కానీ అందరిపై కేసు పెట్టడం అన్యాయమన్నారు. 41 సిఆర్‌పిసి కింద నోటీస్ ఇచ్చి విడుదల చేయాల్సి ఉందని, కానీ పోలీసుల కుట్రపూరితంగా తప్పుడు కేసులు పెడుతున్నారని విమర్శించారు. ఏడాదిలో నర్సంపేటకు ఏం వచ్చిందో త్వరలో సమావేశం పెట్టి ప్రజలకు తెలియజేస్తామన్నారు. 80 ఏళ్ల వ్యక్తిపై కేసును ఎలా పెడుతారని, పోలీసులకు చట్టాల పైనా



అవగాహన లేదా అని ప్రశ్నించారు. ఏ1 నామాల సత్యనారాయణ ఎలా అవుతాడని, న్యాయవాదులు నవ్వుతున్నారని, పోలీస్‌ల తీరును చూసి కాంగ్రెస్ సంబరాలు ఇవేనా... అని ప్రశ్నించారు. 7 ఎండ్లకు శిక్షకు లోబడి ఉంటే స్టేషన్ బెయిల్ వస్తుంది కానీ రిమాండ్ కి ఎలా పంపారన్నారు. నర్సంపేట బార్ అసోసియేషన్ కూడా ఈ సంఘటన ఖండించారన్నారు. న్యాయవాదులు విధుల బహిష్కరణ చేశారని, లీగల్ గా పోరాడుతామని, బాధ్యులపై, అధికారులపై కేసులు పెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ, ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్‌రెడ్డి, క్లస్టర్ బాధ్యులు లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, మోతె పద్మనాభరెడ్డి, నాగిశెట్టి ప్రసాద్, రాంప్రసాద్,గోనె యువరాజు, మాజీ ఎంపీపీలు జడ్పిటిసిలు, సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, పట్టణ, మండల పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

**ప్రజాపక్షం/కొల్చారం:** స్వామియే శరణమయ్యప్ప హరి హరి వాసనే శరణమయ్యప్ప అంటూ వేలాదిమంది అయ్యప్ప స్వాముల శరణు ఘోషతో అప్పాజీపల్లి గ్రామం మార్మోగింది. మండల గౌడ సంఘం అధ్యక్షుడు మాజీ సర్పంచ్ సునీతా వెంకట్ గౌడ్ (గజినీ) ఆధ్వర్యంలో శుక్రవారం అప్పాజీపల్లి లోని గజినీ స్వగృహంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. మెదక్ అయ్యప్ప దేవాలయ, సమాజం గురుస్వాములు టి.పి.హరిదాస్, వైద్యరాజు పంతులు ఆధ్వర్యంలో గణపతి, సుబ్రహ్మ ణ్యస్వామి పూజ, అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకం, సహస్ర నామ పూజ, మహా అలంకరణ, పడి వెలిగించారు. సన్ని దానం గురు స్వామి బాలయ్య, గంట స్వామి శివ కుమార్ గౌడ్, స్వాములు గోపాల్ అనిల్, రమేష్ ల నేతృ త్వంలో భూతనాత స్తుతి, తీర్థ ప్రసాద వితరణ 'ష్ అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు. గురుస్వాములు, అయ్యప్ప స్వాములను నాయిని సునీతా వెంకట్ గౌడ్ దంపతులు సత్కరించారు. చక్రపాణ అయ్యప్ప స్వామి భజన పాటలతో మారుమ్రోగింది. అభ్యంతం ఆధ్యాత్మికత ఉట్టిపడేలా.. దేవత మూర్తుల ఉత్సవ విగ్రహాలతో ప్రాంగణం మొత్తం శోభాయమానంగా తీర్చిదిద్దారు. మెదక్ అయ్యప్ప స్వామి దేవాలయం నుండి వచ్చిన ప్రత్యేక పూజారులు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పడిపూజ కార్యక్రమాలు మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్విరామంగా కొనసాగాయి.



ప్రత్యేకమైన మండపం ఏర్పాటు చేసి సర్వాంగా సుందరంగా రంగు రంగుల పువ్వులతో అలంకరించారు. ముందుగా శ్రీ విఘ్నేశ్వర, శ్రీ సుబ్రమణ్య స్వామి, శ్రీ అయ్యప్ప చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీఅయ్యప్ప స్వామి విగ్రహానికి పాలాభిషేకం, నెయ్యాభిషేకం, నిర్వహించారు. పద్దెనిమిది మెట్లపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ అయ్యప్ప స్వాముల పెటతుల్లి భక్తులను ఆకట్టుకుంది. అనంతరం పద్దెనిమిది మెట్లపై దీపాలు వెలిగించారు. అత్యధిక సంఖ్యలో భక్తులు కార్యక్రమానికి హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిలుమల మదన్ రెడ్డి, సోమన్న గారి రవీందర్ రెడ్డి, తహసిల్దార్ గఫార్మియా, ఎస్సై మహమ్మద్ గౌస్, డిప్యూటీ తహసిల్దార్ నాగవర్ధన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేష్ గౌడ్, మాజీ ఎంపీపీ మంజుల కాశీనాథ్, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, నరేందర్ రెడ్డి, వివిధ పార్టీల రాష్ట్ర నాయకులు, ప్రజా ప్రతి నిధులు, వివిధ పార్టీల నాయకులు, భారీ సంఖ్యలో అయ్యప్ప స్వాములు, వేల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ



**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని ఊకల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, రాయపర్తి పిఎసిఎస్ చైర్మన్ కుందూరు రామ్ చంద్రా రెడ్డి సతీమణి కుందూరు వెంకటమ్మ ఇటీవల గుండెపోటుతో మరణించగా శుక్రవారం మృతురాలి కుటుంబాన్ని బిఆర్ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షుడు చెవ్వ కాశినాథం, మండల పార్టీ నాయకులు కర్ర రవీందర్ రెడ్డి, కుందూరు యాదగిరి రెడ్డి, ఉపేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జికే ఆర్కిటెక్చర్ ఇంజనీర్ కార్యాలయం ప్రారంభం

**ప్రజాపక్షం/సదాశివపేట :** సదాశివపేట పట్టంలోని ఎన్.హెచ్ 65 శ్రీ మణికంఠ అసోజిట్ నందు నూతనంగా నిర్మించినటువంటి కర్జాటీరెడ్డి మేస్త్రీ చిన్న కుమరుడైన గణేష్ కుమార్, ఇంటి గృహ నిర్మాణానికి సంబందించిన బిల్డింగ్ ప్లాన్స్ డిజైనింగ్ స్ట్రెక్చర్ ఆర్కిటెక్ ఇంటీరియర్, అండ్ వెలివేషన్‌కు సంబదించిన కోర్సును లండన్లో పరిపూర్ణంగా నేర్చుకొని ప్రస్తుతం సదాశివపేట ,పట్టణ ,చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు తమ యొక్క సేవలను అందించాలన్న లక్ష్యంతో జి.కె. ఆర్కిటెక్‌ఇంజనీరింగ్ ఆఫీసును స్థాపించారు. ఇట్టి ఆఫీసు ప్రారంబోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు ముఖ్య అతిథిగా విచ్చేసి తన చేతులు మీదుగా ఈ ఆఫీసును ప్రారంభించారు. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ వీరి పరిజ్ఞానంతో చిన్న స్థలంలోనైన వీరు సూచించే చక్కటి డిజైన్లతో తమ సొంతింటి కల నెరవేర్చుకోవచ్చని వారు ప్రజలకు సూచించారు. ఇట్టి కార్యక్రమంలో మద్దికుంట సర్పంచ్, ఆరీఫ్, రాజు, బోడగామ నాగభూషణం ,బాంచ సతీష్, తాలెల్మ, రాము మొదలగు వారు పాల్గొన్నారు.

## సమ్మె బాటలో తెలంగాణ సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** విద్యాశాఖసమగ్ర శిక్షా లో కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు రెగ్యులర్ చెయ్యాలని సమ్మె బాట పడుతున్నారు. ఈమేరకు శుక్రవారం జిల్లా విద్యాశాఖ



అధికారి రాజేందర్ ను కలిసి సమ్మె నోటీసు ఇవ్వడంతో పాటు, పోలీసు అధికారుల పర్మిషన్ తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు చాంద్ పాషా అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సంఘము రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రేగుల సహాదేవ్, కంకల రాజయ్య మాట్లాడుతూ, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఏడాది తమకు ఇచ్చిన హామీని నెరవేర్చాలన్నారు. ఉద్యోగ భద్రత లేకుండా నిజ జీవితంలో అనేక ఒడిదొడుకులను ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రభుత్వానికి వినతి పత్రాలు ఇచ్చినప్పటికి హామీ అమలు కాలేదని, హామీని అమలు చేయాలని మేము 15 రోజుల పాటు వివిధ రూపాలలో నిరసనలు తెలియజేయడం జరిగిందన్నారు. అయినా ప్రభుత్వంలో ఎలాంటి కదలిక రాలేదు. రాష్ట్ర సంఘము పిలుపు మేరకు ఈనెల 10 నుంచి నిరవదిక సమ్మెకు వెళ్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల వేణు, సంఘము జిల్లా భాద్యులు ఆడెపు చంద్రకళ, మారం మహేందర్, సత్యనారాయణ, వేణు, నరేష్ కుమార్, రాజు సుదర్శన్, కనక లక్ష్మి, హరీష్, మల్లికార్జున్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/టేకుమట్ల :** డిసెంబర్14న భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జెఎఫ్‌సిఎం కోర్టులో జరిగే మోగ లోక్ అదాలత్‌ను సద్వినిమోగం చేసుకోవాలని ఎస్సై గోగికారి ప్రసాద్ తెలిపారు. ఎస్సై ప్రసాద్ మాట్లాడుతూ డిసెంబర్ 14న జరిగే మోగా లోక్ అదాలత్ లో యాక్సిడెంట్ కేసులు ,చీటింగ్ కేసులు,భూ తగాదాలు,కొట్టుకున్న కేసులు,యాక్సిడేంట్ కేసులు,చిన్న చిన్న దొంగతనాలు,వైవాహిక జీవితానికి సంబందించిన కేసులు,బ్యాంక్ రికవరి,ఆస్తీ విభజన ఇతర రాజీ పడు ఎదైన కక్షి దారులు రాజీపడాలని ,రాజీ 6/12/24మార్గమే రాజమార్గమని చిన్న చిన్న కేసులతో కక్ష్యలు పెంచుకోని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృధా చేసుకోవాద్దన్నారు.రాజీపడే వారు ఎవరైనా వివరాల కోసం పోలీస్ స్టేషన్ నందు సంప్రదించాలని ఎస్సై రోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ పారాలీగల్ వాలంటరీ అంబాల రమేష్ పాల్గోన్నారు.

## న్యాయవాదుల విధుల బహిష్కరణ



**ప్రజాపక్షం/నర్సంపేట :** నర్సంపేట పట్టణంలో జరిగిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న న్యాయవాది మోటూరి రవిని ఉద్దేశ్యపూర్వకంగా పలు కేసుల్లో ఇరికించి, కావాలనే అతనిని ఇబ్బందులు గురి చేసే విధంగా ఎఫ్ఐఆర్ నమోదు చేసిన నర్సంపేట పోలీస్‌ల నిరంకుశత్వాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుట్టపాక రవి అన్నారు. మోటూరి రవిపై అక్రమంగా బనాయించిన కేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం నర్సంపేట కోర్టు విధులను బహిష్కరించి న్యాయవాదులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదులపై గత కొంతకాలంగా పోలీసులు ప్రదర్శిస్తున్న తీరును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పోలీసులు న్యాయవాదుల పట్ల అవలంబిస్తున్న దురుసు వైఖరి సరైనది కాదని, ఒక పక్క ఫ్రెండ్లీ పోలీస్ అని చెబుతూ, చట్టాన్ని వారికి ఇష్టం వచ్చిన విధంగా చేతుల్లో తీసుకుంటూ, వింత వైఖరిని ప్రదర్శిస్తున్న పోలీసులు వారి తీరు మార్చుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా జనగామలో ఆయన చిత్రి పటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. మహానీయులు రిజర్వేషన్ ఫలాలను అనుభవిస్తూ ఉద్యోగాలు పొందిన, పదోన్నతుల పొందిన అధికారులు మరిచిపోవడం సరియైంది కాదన్నారు. జనగామ మున్సిపల్ కమీషనర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



**ప్రజాపక్షం/టేకుమట్ల :** మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామల్లో బాబా సాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలను అంబేద్కర్ యువజన సంఘం ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా తహసీల్దార్ విజయలక్ష్మి ,ఎస్సై ప్రసాద్ హాజరై మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రాహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అరకొండ రాజయ్య,తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య,ఎలుకటి రాజయ్య,మారపెల్లి కొంరయ్య,మారపెల్లి రాజకొంరయ్య, కోల్గూరి సతీష్,దొంతుల శ్రీనివాస్,శాస్త్రాల కిరణ్, మచ్చ శ్రీకాంత్ తదితరులు పాల్గోన్నారు.

**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** భారత రాజ్యాంగ నిర్మత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి పురస్కరించుకుని శుక్రవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఆయన ఆశయ సాధనలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.



**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** అంబేద్కర్ 68వ వర్ధంతి పురస్కరించుకుని కోర్టు ముందు అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, బిసి, ఎస్‌సి కార్పోరేషన్ డిఇ పెరుమాండ్ల విజయ్‌కుమార్, మున్సిపల్ అధికారులు, ఏబిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యోఉలు ఇనుగుర్తి సుధాకర్, ఎస్‌సి,ఎస్‌టి,బిసి సంఘం జిల్లా అధ్యక్షులు పొన్నాల యుగేంధర్, ఎంహెచ్‌డి జిల్లా అధ్యక్షులు, న్యాయవాది దర్శనం రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/గజ్వేల్ :** గజ్వేల్ పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ గాదేపల్లి భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నిజాంపేట్:** రాజ్యాంగ నిర్మాత భారతదేశ తొలి న్యాయ శాఖ మంత్రి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతిని మండల కేంద్రంలో నస్కల్ గ్రామంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండలాధ్యక్షుడు బందారి చంద్రయ్య, అంబేద్కర్ సంఘ అధ్యక్షులు టంకరి లక్ష్మణ్, మాజీ ఉప సర్పంచ్ కొమ్మాట బాబు, తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/పాపన్నపేట :** శుక్రవారం మండల పరిధిలోని నాగ్సన్‌పల్లి లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆ గ్రామ బస్టాండ్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మానయ్య, యేసు, సూర్య సింహ, దినకర్, బాబు, రాజకుమార్, దుర్గేష్, తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ఏటూరునాగారం:** ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలను శుక్రవారం జాతీయ తెలంగాణ మాల మహానాడు ఆద్వర్యంలో దళిత ప్రజాసంఘాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు రాష్ట్ర నాయకులు గంపల శివకుమార్, దళిత సంఘాల నాయకులు నామకరం చందు గాంధీ, చెన్నూరి బాలరాజు, వేల్పుల సమ్మక్క, మాజీ ఎంపిటిసిలు బెడిక రమేష్, వావిలాల నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/పటాన్‌చెరువు :** బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని చిట్కుల్ లోని ఆయన నివాసంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలు వేసి ఆయనకు నివాళులు ఆర్పించారు. సమాజంలో సామాజిక అసమానతలు ,రూపు మాపేతేనే అభివృద్ధి పథంలో పయనిస్తామని నమ్మి ఆనాడే రాజ్యాంగంలో బడుగు వర్గాలకు ప్రాధాన్యత నిచ్చిన అంబెద్కర్ గారి ఆశయ సాధనకు నేటి సమాజంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు.



**ప్రజాపక్షం/కొహెడః** సిద్దిపేట జిల్లా కొహెడ మండల కేంద్రంలో మంద మల్లేశం, సామాజిక కార్యకర్త వేల్పుల జయ శంకర్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథులుగా మాజీ జడ్పీటీసీ పొన్నాల లక్ష్మణ్, తెలంగాణ రాష్ట్ర రజక సంఘాల అధ్యక్షులు బస్వరాజు శంకర్ హాజరై సహచర మిత్రులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మంద రాజయ్య, వేల్పుల వెంకట స్వామి, బందెల బాల కిషన్, రాగుల శ్రీనివాస్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు వేల్పుల జాన్, తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/హుస్నాబాద్:** హుస్నాబాద్ పట్టణంలో బాబాసాహెబ్ అంబేద్కర్ 68 వర్ధంతి వేడుకలను శు క్ర వారం పురపాలక సం ఘం మరియు పట్టణ ప్రజాప్రతినిధుల అధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మెన్ యస్ చంద్రయ్య, కౌన్సిలర్లు కొంకట నళినిరవిందర్, గొవింద రవిందర్, స్వర్ణలత,రమ, రాజు, బొల్లం శ్రీలత, బొజ్జహరీశ్, భాగ్యరెడ్డి, అయూబ్, పున్నలావన్య, దొడ్డి శ్రీనివాస్, బొల్లిలలిత,ఐలేని శంకర్‌రెడ్డి, గడిపె కొంరయ్య, నాయకులు మల్లికార్జున్‌రెడ్డి, జగ్జివన్,తొందురి ఎల్లయ్య, గాజుల భగవాన్, తదితరులు పాల్గోన్నారు.



**ప్రజాపక్షం/కమలాపూర్:** కమలాపూర్, ఉప్పల్ సహా పలు గ్రామాల్లో అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలను హుజురాబాద్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, పౌరులు హాజరయ్యారు.

**ప్రజాపక్షం/ఆత్మకూరు :** ఆత్మకూర్ మండలంలోని పలు గ్రామాల్లో ప్రపంచ విజ్ఞాని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు జరిపారు. ఆత్మకూర్ నీరుకుల్లా గ్రామంలో జాతీయ మాల మహనాడు రాష్ట్ర కార్యదర్శి తుప్పరి నరసింహస్వా మి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ దళిత వృతిరేక పోరాట కన్వీనర్ పసుల లక్ష్మి నారాయణ, కో కన్వీనర్ పంగేటి సత్యనారాయణ, గ్రామ కన్వీనర్ న్యాతకాని వనయ్య, తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/వేలేరు :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అం బేద్కర్ 68వ వర్ధంతి సం దర్భంగా వేలేరు మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ లోని అంబేద్కర్ విగ్రహాని కి ఎమ్మార్పీఎస్ నాయకులు కాంగ్రెస్ శ్రేణులు టిఆర్ఎస్ శ్రేణులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఎండి సద్దాంహుస్సేన్,ఇట్టబోయిన భూపతి రాజు,కనకం రాజయ్య,రామంచ యేసు, బంక చందు ,బట్టు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** శుక్రవారం భూపాలపల్లి మున్సిపల్ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, మున్సిపల్ మేనేజర్ టి.రమేష్, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ పి సునీల్ కుమార్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ బి.మానస, మున్సిపల్ అకౌంట్ ఆఫీసర్ వై.అశోక్ కుమార్, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మండలకేంద్రంలో ఎమ్మార్పిఎస్ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ కుల సంఘాల నాయకులు,అధికారులు బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్,ఎంపిడిఓ వెకటేశ్వర్లు, డిప్యూ టి తహసీల్దార్ కృష్ణ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడుకోట రాజబాబు,మాజీసర్పంచ్ శ్రీపతి బాపు,ఎమ్మార్పిస్ మండల అధ్యక్షుడు బెల్లంపెల్లి సురేష్,వివిధ సంఘాల నాయకులు మెర్గు లక్ష్మణ్,నల్లబూగ ధర్మయ్య, మంథని రవితేజ, లింగాల నిఖిల్,మెరుగు సమ్మయ్య, ఆన్కారి ప్రకాష్, పెండ్యా ల మనోహర్,రేవెల్లి శేఖర్‌తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నర్సాపూర్:** శుక్రవారం డా॥ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి నివార్లు అర్పించారు. ఈ కార్యక్రమం లో సిపిఎం, బిఎస్‌పి, కుతాడి నర్సింలు మాలమహానాడు నాయకులు కడారి నాగరాజు, కల్లూరి సంజీవ, మైసయ్య, మణయ్య, నరేష్, యాదగిరి, రమేష్, నర్సింలు, సంతోష్, బబ్బూరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి :** అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకొని సిద్దిపేట మాడ్రన్ బస్టాండ్‌లోని అంబేద్కర్ విగ్రహానికి శుక్రవారం సిద్దిపేట కాంగ్రెస్ నేతలు దరిపల్లి చంద్రం. అత్తుఇమామ్‌లు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో టిపిసిసి సభ్యుడు దరిపల్లి చంద్రం, కౌన్సిలర్ సాకి ఆనంద్, రియాజోద్దీన్, ఆలకుంట మహేందర్, గయాసోద్దీన్,తప్పెట శంకర్, గ్యాదరి మధు, ఫయాజ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పొన్నమల రాములు, మల్లేశం, సాయి ప్రేమ్, ఆకాశ్ తదితరులు పాల్గొన్నారు.



**∗ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్‌కు నివాళులు**



సిద్దిపేట జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 68 వర్ధంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి న్యాయవాదులు పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈకార్యక్రమంలో సెకండ్ క్లాస్ మెజిస్టేట్ కాంతారావు, ప్రధానకార్యదర్శి సత్యనారాయణ,కోశాదికారి ఎర్రోళ్ల బాబు,సూర్యకళ, న్యాయవాదులు నాయిని బాలయ్య, తుంగకనకయ్య, బాపురావు,తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/రాయపర్తి:** శుక్రవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఐత జంపి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్ నాయకులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఏనగందుల శ్రావణ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోతి కళ్యాణ్, ఎమ్మెస్పి మండల అధ్యక్షుడు వశపాక కుమార్, మాదిగ ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/వర్ధన్నపేట:** బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టడమే ఆయనకు ఘనమైన నివాళి అని మాదిగల ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మిద్దెపాక రవీందర్ అన్నారు. శుక్రవారం వర్ధన్నపేట మండల కేంద్రంలో డా॥ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జన్ను రాములు అధ్యక్షతన ప్రజాసంఘాలను కలుపుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రపంచ దేశాల్లో ఎక్కడ లేని విధంగా భారత దేశంలో కులవ్యవస్థ ఉండడం వలన ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు మహిళలకు సమాన అవకాశాలు కల్పిస్తూ అత్యున్నతమైన భారత రాజ్యాంగాన్ని దేశ ప్రజలకు అందించిన మహానుభావుడు అని కొనియాడారు. తన పేరు చెప్పుకొని సంఘాలు నడిపే వారు, పాలకులు ప్రతి ఒక్కరూ ఆయన కోరుకున్న సమాజాన్ని నిర్మించేదిషగా ప్రయాణం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జన్ను నర్సయ్య, ఆర్ఎస్‌పీ జిల్లా కార్యదర్శి వళ్ళందస్ కుమార్, మాస్ రాష్ట్ర కమిటీ సభ్యులు మారపెల్లి ఎల్లయ్య, బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు తూళ్ళ కుమారస్వామి, టీఎమ్ ఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి, మరుపట్ల అంజయ్య, సీనియర్ నాయకులు రిటైర్డ్ ఏంఈఓ హన్మకొండ సుధాకర్, ఎంఆర్‌పిఎస్ కళాకారుడు బరిగల బాబు, జనగాం చంద్రమౌళి, అంబేద్కర్ సంఘం నాయకులు వివేకానంద, కొండేటి భాస్కర్, కాంగ్రెస్ నాయకులు, చీటురి రాజు, జంగిలి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.